పారదర్శకంగా ఈవీఎంల పరిశీలన

- జోగుళాంబ గద్వాల కలెక్టర్ సంతోష్
- రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో ఈవీఎంలు, వీవీప్యాట్‌ల మొదటి స్థాయి తనిఖీ

ఈవీఎం మొదటి స్థాయి ఏర్పాట్లను పరిశీలిస్తున్న జోగుళాంబ గద్వాల, వనపర్తి కలెక్టర్లు సంతోష్, తేజస్ నందలాల్ పవార్

గద్వాల, ఫిబ్రవరి 5 : జిల్లాలో భద్రపర్చిన ఈవీఎంలకు రాజకీయపార్టీల నాయకుల సమక్షంలో పారదర్శకంగా మొదటిస్థాయి పరిశీలన పూర్తి చేసినట్లు కలెక్టర్ సంతోష్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని పీజేపీ సముదాయంలో ఉన్న ఈవీఎంల గోదాంను రాజకీయ నాయకుల ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ ఓపెన్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జాతీయ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సోమవారం నుంచి 12వ తేదీ వరకు ఈవీఎంల మొదటి స్థాయి పరిశీలన పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. ఈసీఐఎల్ నుంచి వచ్చిన ఏడుగురు ఇంజినీర్ల బృందం ఆధ్వర్యంలో గోదాంలో ఉన్న బీయూ, సీయూ, వీవీప్యాట్‌లకు వివిధ రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో మొదటి స్థాయి తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అంతకు ముందు కలెక్టరేట్ ఆవరణలో వృద్ధురాలి నుంచి కలెక్టర్ ఫిర్యాదు స్వీకరించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాసులు, తాసీల్దార్ వెంకటేశ్వర్లు అధికారులు నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా ఈవీఎంల మొదటిస్థాయి పరిశీలన

వనపర్తి, ఫిబ్రవరి 5: ఈవీఎంల మొదటి స్థాయి పరిశీలన పకడ్బందీగా జరగాలని కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ ఆదేశించారు. జిల్లాకేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈవీఎంల మొదటి స్థాయి పరిశీలనా ఏర్పాట్లను అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్‌తో కలిసి సోమవారం కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈసీఐఎల్ అధికారుల ఆధ్వర్యంలో సోమవారం నుంచి ఈవీఎంల మొదటిస్థాయి పరిశీలన జరుగుతుందని, పరిశీలన పూర్తయ్యాక ర్యాండమ్‌గా ఈవీఎంల మాక్ పోలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. అంతకుముందు ఈవీఎంలను భద్రపర్చిన గోదాంను వివిధ పార్టీల ప్రజాప్రతినిధులతో కలిసి తనిఖీ చేశారు. అలాగే కలెక్టరేట్‌లోని ఈవీఎం స్ట్రాంగ్ రూమ్‌ను కూడా అధికారులతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్డీవో పద్మావతి, మున్సిపల్ కమిషనర్ విక్రమ్‌సింహారెడ్డి, అధికారులు,వివిధ పార్టీల నాయకులు వేణాచారి, సయ్యద్ జమీల్, వంశీకృష్ణ, పరమేశ్వరాచారి, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

'ఆరు గ్యారెంటీలు' పక్కాగా అమలుచేస్తాం

ఆత్మకూరులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

- మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

ఆత్మకూరు, ఫిబ్రవరి 5: ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తప్పక అమలు చేస్తామని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన షాదీముబారక్ చెక్కుల పంపిణీలో ఆయన పాల్గొని ఐదుగురు లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ షాదీ ముబారక్, కల్యాణలక్ష్మి పథకాలను కూడా ప్రభుత్వం కొనసాగిస్తూ అదనంగా తులం బంగారం అందించేందుకు యోచిస్తున్నదన్నారు. త్వరలో దీనిపై నిర్ణయం తీసుకొని అమలు చేయనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, తాసీల్దార్ రాజు, వైస్ ఎంపీపీ కోటేశ్వర్, మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రీయాదవ్, వైస్ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, పీఏసీసీఎస్ అధ్యక్షుడు లక్ష్మీకాంత్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు మహ్మద్, ఎంపీటీసీ పరమేశ్ తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

అమరచింత, ఫిబ్రవరి 5 : మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 72 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సోమవారం పంపిణీ చేశారు. అమరచింత తాసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించిన చెక్కుల పంపిణీ కార్యాక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ మాట్లాడుతూ మాజీ పీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన కల్యాణలక్ష్మి పథకంలో రూ.లక్షా116 అందిస్తున్నారని, కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తులం బంగారం కలిపి లబ్ధిదారులకు అందజేయాలని కోరారు. దీనిపై ఎమ్మెల్యే శ్రీహరి మాట్లాడుతూ ఆలస్యమైనా ఎన్నికల హామీలను తప్పుకుండా అమలు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మాలతి, వైస్ ఎంపీపీ బా ల్‌రెడ్డి, పుర వైస్ చైర్మన్ గోపి, కౌన్సిలర్ సింధు, తాసీల్దార్ షేక్ చాంద్ పాషా, ఎంపీడీవో జ్యోతి ఉన్నారు.

పదవికి మాత్రమే విరమణ సేవలకు కాదు

సర్పంచులను సన్మానిస్తున్న జెడ్పీ చైర్మన్, ఎంపీపీ, జెడ్పీటీసీ

- వనపర్తి జెడ్పీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి

చిన్నంబావి, ఫిబ్రవరి 5 : పదవికి మాత్రమే విరమణ అని సేవలకు కాదని జెడ్పీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ సోమేశ్వరమ్మ ఆధ్వర్యంలో మండలంలోని సర్పంచులకు సోమవారం సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ అధికారంలో ఉన్నప్పుడు చేసిన సేవలు చిరస్మరణీయంగా నిలిచిపోతాయన్నారు. పదవి లేకున్నా ప్రజలకు సేవ చేయడం అభిరుచిగా మార్చుకోవాలన్నారు. ఐదేండ్లపాటు నిరంతరాయంగా ఓర్పుతో గ్రామానికి, ప్రజలకు సేవ చేసే భాగ్యం దక్కిందన్నారు. సర్పంచు పదవి ముగించడంతో బాధ్యత అయిపోనట్లు కాదని, వారి సేవలు గ్రామాలకు ఎంతో అవసరమన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ వెంకట్రామమ్మ, ఎంపీడీవో రవినారాయణ, ఎంపీవో రామస్వామి, మాజీ సర్పంచులు ఉన్నారు.

జోగుళాంబ సన్నిధిలో ఐఏఎస్ అధికారులు

ఆలయ సన్నిధిలో సీనియర్ ఐఏఎస్ అధికారులు

అలంపూర్, ఫిబ్రవరి 5 : జోగుళాంబ, బాల బ్రహ్మేశ్వరస్వామి ఆలయాలను సీనియర్ ఐఏఎస్‌లు, తెలంగాణ టూరిజంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజారామయ్యర్, రాష్ట్ర పురావస్తుశాఖ డైరెక్టర్ భారతి హోలికేరి దర్శించుకున్నారు. సోమవారం ఆలయానికి చేరుకున్న వీరిని ఆలయ చైర్మన్, ఈవో, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతించారు. ఆలయాల్లో పూజల అనంతరం శేషవస్త్రంతో సత్కరించి, స్వామి, అమ్మవార్ల చిత్రపటాలను బహూకరించారు. ఈ సందర్భంగా కేంద్ర పురావస్తు శాఖ అధికారులతో చర్చించి ఆలయ అభివృద్ధి పనులకు అనుమతులు మంజూరు చేయించాలని ఐఏఎస్‌లను చైర్మన్ చిన్న కృష్ణయ్య, ఈవో పురేందర్‌కుమార్ కోరారు. అనంతరం వారు అన్నదాన సత్రాన్ని పరిశీలించి పరిశుభ్రత పాటించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అర్చకులు ఆనంద్‌శర్మ, ధర్మకర్తలు వెంకటేశ్వర్‌రెడ్డి, వెంకటనారాయణ, అడివప్ప, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పంటల నమోదు పక్కాగా చేయాలి



పంటల నమోదును పరిశీలిస్తున్న ఏడీఏ సక్రియానాయక్

- ఏడీఏ సక్రియానాయక్

అలంపూర్, ఫిబ్రవరి 5: యాసంగి పంటల నమోదు ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని ఏడీఏ సక్రియానాయక్ ఏఈవోలను ఆదేశించారు. సోమవారం మండలంలోని బుక్కాపూర్ క్లస్టర్ పరిధిలో బుక్కాపూర్, గొందిమల్ల, బైరపల్లి గ్రామాల్లో పర్యటించి యాసంగి పంటల నమోదు ప్రక్రియను పరిశీలించారు. క్షేత్రస్థాయిలో పంటల వివరాలను పరిశీలించి యాప్‌లో ఎప్పటికప్పుడు నమో దు చేయాలన్నారు. యాసంగిలో సాగుచేసిన మొక్కజొన్న, కంది పంటల వల్ల దిగుబడులు, లాభాలపై రైతులకు తగిన సూచనలు చేశారు. కార్యక్రమంలో ఏఈవో సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.

NT-319429-AII

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

ఫిర్యాదులను పరిష్కరిస్తాం

- జోగుళాంబ గద్వాల ఎస్పీ రితిరాజు



ఫిర్యాదుదారుతో మాట్లాడుతున్న ఎస్పీ రితిరాజ్

గద్వాల అర్బన్, ఫిబ్రవరి 5 : ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను పరిష్కరించడంలో పోలీసులు పారదర్శకంగా వ్యవహరిస్తారని ఎస్పీ రితిరాజ్ అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఫిర్యాదును ఎస్సైలు విచారణ చేసి చర్యలు తీసుకుంటారని తెలిపారు. సివిల్ వివాదాలు కోర్టులో పరిష్కరించుకోవాలని సూచించారు.

ప్రజావాణికి రెండు ఫిర్యాదులు

వనపర్తి టౌన్, ఫిబ్రవరి 5 : జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ ప్రజావాణికి రెండు ఫిర్యాదులు అందాయని అదనపు ఎస్పీ రామదాస్ తేజావత్ తెలిపారు. అందులో భూతగాదాల ఫిర్యాదులు రెండు అందాయని చెప్పారు.

చోరీ కేసులో ఇద్దరికి జైలుశిక్ష

పాన్‌గల్, ఫిబ్రవరి 5 : మండలంలోని చిక్కేపల్లి గ్రామానికి చెందిన శశిరేఖమ్మ మెడలోని గొలుసు దొంగతనం కేసులో జిల్లా అదనపు జడ్జి రవికుమార్ ఇద్దరికి ఏడాదిన్నర కాలంపాటు జైలు శిక్ష విధించినట్లు ఎస్సై వేణు తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. ఇటీవల చిక్కేపల్లి గ్రామంలో ముంత శశిరేఖమ్మ రోడ్డుపై వెళ్తుండగా పెద్దకొత్తపల్లి మండలం, కల్వకోల్ గ్రామానికి చెందిన మొగిళ్ల గోపాలకృష్ణ, వెంకటయ్య ఆమె మెడలోని గొలుసును దొంగిలించారని తెలిపారు. ఈ విషయంలో కేసు నమోదు చేసి తగిన సాక్షాధారాలతో పోలీసులు కోర్టుకు సమర్పించారు. దీంతో జిల్లా అదనపు జడ్జి సోమవారం విచారణ చేపట్టిన వారికి ఏడాదిన్నర పాటు జైలు శిక్ష, రూ.3వేలు జరిమానా విధించినట్లు ఎస్సై తెలిపారు.

ఎల్‌వోసీ చెక్కు అందజేత

పాన్‌గల్, ఫిబ్రవరి 5 : మండలంలోని చిక్కేపల్లి గ్రామానికి చెందిన చిన్నదానయ్యకు సీఎంఆర్‌ఎఫ్ ద్వారా మంజూరైన రూ.2,25,000 ఎల్‌వోసీని సోమవారం మాజీ సింగిల్‌విండో వైస్ చైర్మన్ ముంతా భాస్కర్‌యాదవ్ బాధిత కుటుంబానికి అందజేశారు.

ప్రజావాణి ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

- అదనపు కలెక్టర్ శ్రీనివాసులు

గద్వాల, ఫిబ్రవరి 5 : ప్రజావాణికి వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వివిధ సమస్యలతో వచ్చిన వారి నుంచి ఫిర్యాదులను అదనపు కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసరా పింఛన్లకు సంబంధించి రెండు దరఖాస్తులు, భూ సమస్యలు ఇతర సమస్యలకు సంబంధించి 55 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. మొత్తం 57దరఖాస్తులు వచ్చాయన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో విచారించి బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజావాణిలో పరిష్కారం కాని సమస్యలు ఎందుకు పరిష్కారం కాలేదో ఫిర్యాదు దారుడికి అధికారులు వివరించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ప్రజావాణికి ఫిర్యాదుల వెల్లువ

వనపర్తి, ఫిబ్రవరి 5 : కలెక్టరేట్ నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. జిల్లా పరిసరాల ప్రాంతాల ఫిర్యాదుదారులు సోమవారం పెద్దఎత్తున కలెక్టరేట్‌కు వచ్చి ఫిర్యాదులు అందజేశారు. 75 ఫిర్యాదులను సీపీవో వెంకటరమణ, డీఆర్డీవో నర్సింహులు స్వీకరించారు. ఫిర్యాదులదారులను త్వరగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

దరఖాస్తులు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్

అభివృద్ధికి తోడ్పాటునందించాలి

- కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్ పవార్

వనపర్తి, ఫిబ్రవరి 5 : ప్రత్యేకాధికారుల పాలనలో గ్రామాలు మరింత పారదర్శకంగా,అభివృద్ధి సాగాలని కలెక్టర తేజస్‌నందలాల్ పవార్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన పంచాయతీ చట్టంపై ప్రత్యేకాధికారులకు నిర్వహించిన అవగాహన సదస్సులో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వారంలో రెండుసార్లు ప్రత్యేకాధికారులు గ్రామ పంచాయతీని తప్పక సందర్శించాలని ఆయా పంచాయతీకి సంబంధించిన అస్తులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. వేసవి కాలంలో నీటి సరఫరా విషయంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. అంతకుముందు అదనపు లోకల్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్ మాట్లాడుతూ ఫిబ్రవరి 7 నుంచి 14 వతేదీ వరకు గ్రామాల్లో ప్రత్యేక పారిశుద్య కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. గతంలో గ్రామ పంచాయతీలో పనిచేసిన సర్పంచులకు పంచాయతీ నిధులను ముందస్తుగా తీసుకొని తిరిగి చెల్లించకపోతే వారికి ఎన్‌వోసి ఇచ్చే క్రమంలో జాగ్రత్త పడాలన్నారు. అవగాహన సదస్సులో డీపీవో సురేశ్‌కుమార్, డీఎల్‌పీవో రఘునాథ్ రెడ్డి ప్రత్యేక అధికారులకు బాధ్యతలను వివరించారు. కార్యక్రమంలో డీఆర్డీవో నర్సింహులు, ఇతర శాఖల అధికారులు.ప్రత్యేకాధికారులు , పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పండ్లు, కూరగాయల మొక్కలను పెంచాలి

- డీఎంహెచ్‌వో జయచంద్రమోహన్

పెద్దమందడి, ఫిబ్రవరి 5 : దవాఖాన ఆవరణలో పండ్లు, కూరగాయల మొక్కలను పెంచాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జయచంద్రమోహన్ వైద్యులు, సిబ్బందికి సూచించారు. మండల కేంద్రంలోని పీహెచ్‌సీని సోమవారం ఆయన తనిఖీ చేశారు. ముందుగా పీహెచ్‌సీ ఆవరణ, పరిసరాలు, గదులు , రికార్డులు, ఓపీని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దవాఖాన ఆవరణలో నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించాలని, మొక్కల చివరన పాదులు తీసి ఉదయం, సాయంత్రం నీరు పట్టాలన్నారు. గెంబూషియా చేపల సంరక్షణ చూసి జిల్లా అంతటా పంపిణీ చేయాలని సూచించారు. చిరుధాన్యాలు ఎక్కువగా తీసుకోవడంతో ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని అన్నారు. గర్భిణులు యోగా, ధ్యానం సాధన చేయడంతో సాధారణ ప్రసవాల పరిమితిని పెంచవచ్చన్నారు. దవాఖానకు వచ్చే రోగులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి వారికి కావాల్సిన చికిత్స అందించాలన్నారు. కార్యక్రమంలో వైద్యులు మంజుల, సూపర్‌వైజర్ ఓంప్రకాశ్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో జయచంద్రమోహన్

పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయాలి

- ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో శశికళ

గద్వాల టౌన్, ఫిబ్రవరి 5 : ఐదేండ్లలోపు పిల్లలను గుర్తించి పోలియో చుక్కలు వేయాలని ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో శశికళ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఆరోగ్య శాఖ కార్యాలయంలో పోలియో నిర్వహణపై సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ఆమెతో పాటు సర్వైలెన్స్ మెడికల్ అధికారి అజార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మార్చి 3వ తేదీ నుంచి పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మూడురోజుల పాటు కార్యక్రమం కొనసాగుతుందన్నారు. సంచార జాతులపై ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. ప్రతిఇంటికీ తిరుగుతూ సర్వే పకడ్బందీగా చేయాలని సూచించారు. రూట్ సూపర్‌వైజర్లు హైరిస్కు ప్రాంతాలను సందర్శించాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో సిద్ధప్ప, డాక్టర్ స్రవంతి, నరేంద్రబాబు, మధుసూదన్‌రెడ్డి, వరలక్ష్మి, తిరుమలేశ్‌రెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో శశికళ

'జములమ్మ' హుండీ లెక్కింపు

గద్వాల రూరల్, ఫిబ్రవరి 5: నడిగడ్డ ప్రజల కొంగు బంగారంగా విరాజిల్లుతున్న జములమ్మ ఆలయ హుండీని సోమవారం లెక్కించారు. ఆలయ చైర్మన్ గాయత్రీ,ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరమ్మ, ఆలయ ఈవో పురేందర్‌కుమార్ ఆధ్వర్యంలో లెక్కించారు. హుండీ ఆదాయం 4నెలలకు గానూ రూ.15,83,700 సమకూరినట్లు ఈవో తెలిపారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది మురళీధర్‌రెడ్డి, సంజీవరెడ్డి, రవిప్రకాశ్, రాజలింగం, ఆలయ డైరెక్టర్లు, ఓంప్రకాశ్ కాంబ్లె, జానకీరాములు, శంకర్, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయిలో విద్యార్థిని ప్రతిభ

పాన్‌గల్, ఫిబ్రవరి 5 : సోషల్ ఫోరం ఆధ్వర్యంలో జిల్లాస్థాయిలో నిర్వహించిన సోషల్ టాలెంట్ టెస్ట్‌లో మండలంలోని కేతేపల్లి ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదువుతున్న యశోద ప్రతిభ కనబర్చి ప్రథమస్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా ఎంఈవో లక్ష్మణ్ నాయక్, హెచ్‌ఎం రవికుమార్ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ యశోదకు ప్రశంసాపత్రం అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు విడుదల

అమరచింత, ఫిబ్రవరి 5: మూఢనమ్మకాలను పారదోలేందుకు నాస్తిక సంఘం ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా చారువాక ఆశ్రమం ఆవరణలో ఈనెల 10,11 తేదీల్లో నిర్వహిస్తున్న నాస్తికమేళా 32వ మహాసభలకు ప్రజలు అధికసంఖ్యలో తరలిరావాలని నాస్తిక సంఘం వనపర్తి జిల్లా నాయకులు భాస్కర్, కేవీపీఎస్ జిల్లా నాయకుడు అజయ్ కోరారు. మండలకేంద్రంలో నాస్తికమేళా మహాసభల కరపత్రాలను సోమవారం విడుదల చేశారు. కార్యక్రమానికి యువతి, యువకులు అధికసంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

21వరకు పరీక్ష ఫీజుకు అవకాశం

గద్వాల టౌన్, ఫిబ్రవరి 5 : ఓపెన్ స్కూల్ పదోతరగతి, ఇంటర్ పరీక్ష ఫీజు చెల్లించేందుకు ఈనెల 12వ తేదీ నుంచి 21వరకు అవకాశం ఉన్నట్లు ఇన్‌చార్జి జిల్లా విద్యాశాఖ అధికారి ఇందిర సోమవారం ప్రకటనలో సూచించారు. అపరాధ రుసుముతో మార్చి 4వ తేదీ వరకు ఉందని తెలిపారు.

వీధిదీపాలు వేయాలని వినతి

అయిజ, ఫిబ్రవరి 5: పట్టణంలోని ప్రధాన రహదారులపై వీధిదీపాలు లేక ప్రజలు చీకట్లోనే సంచరిస్తున్నారని, వెంటనే వీధిదీపాలు ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ నిత్యానంద్‌ను అఖిలపక్ష కమిటీ నాయకులు కోరారు. సోమవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈనెల చివరి వారంలో తిక్క వీరేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల దృష్ట్యా భక్తులు పెద్దఎత్తున వస్తుంటారని, వీధిదీపాలు లేకపోతే ఇబ్బంది పడుతారని కమిషనర్‌కు వివరించారు.

సర్పంచుల సేవలు అమోఘం

అయిజ, ఫిబ్రవరి 5: పల్లెల అభివృద్ధికి సర్పంచ్‌ల కృషి అమోఘమని ఎంపీపీ నాగేశ్వర్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని మండల పరిషత్ సమావేశ హాల్‌లో తాజా, మాజీ సర్పంచులకు ఎంపీడీవో సాయిప్రకాశ్‌తో కలిసి ఎంపీపీ సన్మానించి, మెమెంటోలను అందజేశారు. కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ రాముడు, ఎంపీవో నర్సింహారెడ్డి, సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, తాజా మాజీ సర్పంచులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

సర్పంచులు, వార్డుసభ్యులకు సన్మానం

పాన్‌గల్, ఫిబ్రవరి 5: మండలంలోని తెల్లరాళ్లపల్లి తండాలో సర్పంచ్, వార్డు సభ్యులను సోమవారం స్పెషల్ ఆఫీసర్ విద్యాసాగర్‌రెడ్డి ఘనంగా సన్మానించారు.

ఎంఈవో, జీహెచ్‌ఎంకు సన్మానం

ధరూరు, ఫిబ్రవరి 5 : గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ నుంచి ఉత్తమ ప్రశంసాపత్రం అందుకున్న అవార్డు గ్రహీతలను మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన కాంప్లెక్స్ మీటింగ్‌లో సోమవారం ఉపాధ్యాయులు సన్మానించారు. ఎంఈవో సురేశ్, జీహెచ్‌ఎం ప్రతాప్‌రెడ్డిని ఉపాధ్యాయులు, పూలమాల, శాలువాతో సన్మానించి అభినందించారు. అలాగే కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎన్‌వో రవీంద్రబాబును కూడా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రేవతి, కిశోర్, యోగేందర్, సుజాత, సీఆర్‌పీ నర్సింహులు పాల్గొన్నారు.

న్యూ జర్నలిస్టు కాలనీలో హద్దు రాళ్ల తొలగింపు

వనపర్తి, ఫిబ్రవరి 5 : జిల్లా కేంద్రంలోని శ్రీనివాసాపురంలోని న్యూ జర్నలిస్టుల కాలనీలో గతంలో జర్నలిస్టులకు ఇచ్చిన ప్లాట్ల హద్దు రాళ్లను ఆదివారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు తొలిగించారు. విషయం తెలుసుకున్న జర్నలిస్టులు సోమవారం ఉదయం రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై జలంధర్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. సీఐ పురుషోత్తం రావు, ఎస్సైతో కలిసి జర్నలిస్టులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. అనంతరం కలెక్టర్ తేజస్‌నందలాల్‌పవార్, ఎమ్మెల్యే మేఘారెడ్డిని కలెక్టరేట్‌లో కలిసి ఈ ఘటనకు పాల్పడిన వ్యక్తులపై వెంటనే చర్యలు తీసుకోవాలని, తొలిగించిన రాళ్లను మళ్లీ పెట్టించాలని వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, కలెక్టర్ మాట్లాడుతూ దీనిపై విచారణ చేపడుతామని జర్నలిస్టులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వివిధ పత్రికల జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న జర్నలిస్టులు

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

మదనాపురం, ఫిబ్రవరి 5 : బీఆర్‌ఎస్ కార్యకర్త కురుమూర్తి కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం ఉదయం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బీఆర్‌ఎస్ మండల నాయకులు పార్థివదేహంపై పూలమాల వేసి నివాళుర్పించారు. మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సూచన మేరకు మృతుడి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ మాజీ చైర్మన్ వెంకట్‌నారాయణ, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు యాదగిరి, జెడ్పీటీసీ కృష్ణయ్య, శంకర్‌యాదవ్, వాసురెడ్డి, సత్యంయాదవ్, వెంకటేశ్‌యాదవ్, కరుణాకర్‌యాదవ్, శ్రీనివాసులు, మనోజ్‌కుమార్, రవికుమార్ పాల్గొన్నారు.

ప్రత్యేకాధికారికి సన్మానం

కొత్తకోట, ఫిబ్రవరి 5 : మండలంలోని నిర్వేన్ గ్రామ పంచాయతీలో ప్రత్యేకాధికారిగా తాసీల్దార్ బాల్‌రెడ్డి సోమవారం బాధ్యతలను స్వీకరించడంతో మాజీ సర్పంచ్ విశ్వనాథం శాలువాతో సన్మానించారు. పదవీ విరమణ పొందిన సర్పంచుతోపాటు వార్డు సభ్యులను తాసీల్దార్, గ్రామ కార్యదర్శి ఉమా మహేశ్వర్‌రెడ్డి సన్మానించారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

కొత్తకోట,ఫిబ్రవరి 5 : మండలంలోని అమడబాకుల పాఠశాలలో 2007–08 సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. ముందుగా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రశేఖర్ రెడ్డి, జయప్రద, జనార్దన్, శ్రీవిద్య, అమృత్‌రాజ్, వెంకటలక్ష్మి, బుచ్చన్న పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

ఇటిక్యాల ఎస్సైగా వెంకటేశ్

ఎర్రవల్లి చౌరస్తా, ఫిబ్రవరి 5: ఇటిక్యాల ఎస్సైగా వెంకటేశ్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో వెంకటేశ్ కేటీదొడ్డి మండలంలో విధులు నిర్వర్తించగా... బదిలీపై ఇటిక్యాలకు వచ్చారు. గతంలో ఇక్క పనిచేసిన ఎస్సై అశోక్‌బాబు జడ్చర్లకు బదిలీపై వెళ్లారు. ప్రజలు తమకు సహకరించాలని కోరారు.

మానవపాడు ఎస్సైగా చంద్రకాంత్



మానవపాడు, ఫిబ్రవరి 5: మానవపాడు ఎస్సైగా చంద్రకాంత్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. మానవపాడు ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న రాము జిల్లా కేంద్రంలోని వీఆర్‌కు బదిలీకాగా, మహబూబ్‌నగర్ నుంచి చంద్రకాంత్ మానవపాడుకు బదిలీపై వచ్చారు. శాంతిభద్రతల పరిరక్షణకు చర్యలు తీసుకుంటామన్నారు.

ధరూర్ ఎస్సైగా విజయ్‌కుమార్

ధరూరు, ఫిబ్రవరి 5 : ఎస్సైగా విజయ్‌కుమార్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుత ఎస్సై శివానందన్‌గౌడ్ జడ్చర్లకు బదిలీ అయ్యారు. మహబూబ్‌నగర్ ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న విజయ్‌కుమార్ ఇక్కడకు వచ్చారు. కొత్త, పాత ఎస్సైలకు పోలీసులు అభినందనలు తెలిపారు.

గట్టు ఎస్సైగా రామకృష్ణ



గట్టు, ఫిబ్రవరి 5: గట్టు ఎస్సైగా రామకృష్ణ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన జిల్లా స్పెషల్ బ్రాంచి(డీఎస్‌బీ) నుంచి గట్టు పోలీస్‌స్టేషన్‌కు బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న నందికర్ డీఎస్‌బీకు బదిలీ అయ్యారు. కాగా గట్టు పోలీసులు రామకృష్ణకు స్వాగతం, నందికర్‌కు వీడ్కోలు పలికారు.